క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల పరిశీలన



వాజేడు: మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను ఆదివారం తహసీల్దార్ వీరభద్రప్రసాద్ పరిశీలించారు. నూతన ఓటర్ల నమోదు తప్పొప్పులను సరి చేసుకోవడం కోసం ప్రత్యేకంగా క్యాంపెయిన్ ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా శని, ఆదివారం బీఎల్ఓలు పోలింగ్ కేంద్రాల్లో ఉండి దరఖాస్తులను స్వీకరించారు. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో బీఎల్ఓలు తీసుకున్న దరఖాస్తులను ఆయన స్వయంగా పరిశీలించారు. అర్హతగల ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ కోరారు.

'హామీల అమలులో కాంగ్రెస్ విఫలం'

దుగ్గొండి : ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ నర్సంపేట నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్ కంభంపాటి పుల్లారావు అన్నారు. మండలంలోని గిర్నిబావిలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మోదీపై అభిమానంతో నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు దూసుకుపోతోందని తెలిపారు.

మండల దీక్షలు

వాజేడు: మండల పరిధిలోని పూసూరు గ్రామంలో గురువారం అభయాంజనేయ స్వామి మండల దీక్ష కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు గురుస్వామి సామిత్రి వేణుగోపాలచార్యులు తెలిపారు. గురువారం రోజున పవిత్ర గోదావరిమాత నదిలో స్నానాలను ఆచరించి స్వామి వారి మాలాధారణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం



ఏటూరునాగారం: ప్రమాదవశాత్తు ఇల్లు కూలిపోయిన వావిలాల రవి కుటుంబాన్ని ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రవి ఇంటిని పరిశీలించారు. రానున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో తప్పకుండా న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, టౌన్ ఉపాధ్యక్షుడు మామిడి రాంబాబు, వావిలాల పెద్ద ఎల్లయ్య పాల్గొన్నారు.

పరామర్శ

ఏటూరునాగారం: తాడ్వాయి మండలం పంబాపూర్ గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ పుల్సం సరోజన భర్త పుల్సం పురుషోత్తంకు లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆపరేషన్ జరగగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు పరామర్శించారు. ఆదివారం హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్లో పురుషోత్తంను కలిసి ఆరోగ్యంపై ఆరా తీశారు.

నేడు పత్తి కొనుగోళ్లు బంద్

చిట్యాల: నేడు (సోమవారం) కాటన్ ఇండస్ట్రీస్‌లో పత్తి కొనుగోళ్లు చేపట్టడడం లేదని యాజమానులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాటన్ మిల్లర్ల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా అసోసియేషన్ ఇచ్చిన బంద్ పిలుపులో భాగంగా పత్తి దిగుమతులు చేయడం లేదని తెలిపారు. కావున రైతులు గమనించి సహకరించాలని కోరారు. మళ్లీ ఎప్పుడు కొనుగోళ్లు ప్రారంభించేది.. తెలియపరిచేవరకు పత్తిని తీసుకురావద్దని మార్కెట్ కార్యదర్శి కనకశేఖర్ తెలిపారు.

పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధికి కృషి



రామన్నపేట: పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని పూర్వ విద్యార్థులు స్పష్టం చేశారు. వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సంఘం ప్రచార కార్యదర్శి అక్షయ్ అధ్యక్షతన 70 ఏళ్ల వేడుక సన్నాహక సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము చదువుకున్న కళాశాలలో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చడానికి, విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించడానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. త్వరలోనే 70 ఏళ్ల వేడుక నిర్వహణకు అడ్‌హక్ కమిటీ ఏర్పాటు చేసి కార్యక్రమ విజయవంతానికి చేయాల్సిన కార్యాచరణను రూపొందిస్తామని పూర్వ విద్యార్థులు వివరించారు. పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్లు వేశారు.. సైడ్ బర్మ్‌లు మరిచారు

- పొంచి ఉన్న ప్రమాదం
- జాడ లేని కాంట్రాక్టర్లు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు

వాజేడు: లోక్ సభ ఎన్నికల కోడ్ వస్తుందని ఆదరాబాదరాగా మండలంలో సీసీ రోడ్లను వేశారు. దాంతో వారి పని పూర్తి అయిందనిపించుకున్నారేమో.. రహదారికి ఇరువైపులా మొరంతో సైడ్ బర్మ్‌లు వేయాలనే ఆలోచన మరిచారు. వాజేడు మండలంలో సుమారుగా 30 సీసీ రోడ్లను ఎన్నికల ముందు వేశారు. రహదారి పనులు జరుగుతుండటంతో ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ప్రజలు రహదారి కష్టాలు తప్పిపోయాయని భావించారు. కానీ సంబంధిత కాంట్రాక్టర్లు రహదారికి ఇరువైపులా వేయాల్సిన సైడ్ బర్మ్ పనులను వేయకుండా వదిలేశారు. ఆ పనులను ఎప్పుడు పూర్తి చేస్తారో.. కూడా ప్రజలకు తెలియదు. అసలు ఆ పనులను చేస్తారా..? లేక అలానే వదిలేస్తారా ? అని ప్రజలు చర్చించుకుంటున్నారు. రహదారుల చివరన కూడా వాలు పెట్టకపోవడంతో ద్విచక్రవాహనాలతోపాటు ఇతర



చివరన ప్రమాదకరంగా ఉన్న సీసీ రోడ్డు

వాహనాలు పైకి ఎక్కడంతోపాటు కిందకు దింపేందుకు వాహనచోదకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో రహదారికి దగ్గరే ఇళ్లు ఉన్నప్పటికీ చుట్టు తిరిగి రావాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ రహదారులపై ప్రయాణం ప్రమాదకరంగా మారింది. సైడ్ బర్మ్ పనులను చేసే అవకాశం ఉన్నప్పటికీ కాంట్రాక్టర్ల జాడ లేదు. అసలు సైడ్ బర్మ్ పోస్తారా? లేదో? కూడా తెలియని అయోమయ పరిస్థితి ఉం



సైడ్ బర్మ్‌లు వేయని రహదారి



సైడ్ బర్మ్ వేయని రోడ్డు

దని స్థానికులు చెబుతున్నారు. అటు అధికారులు.. ఇటు నాయకులు పట్టించుకోకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదు.

హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపనను అడ్డుకుంటాం

- తుడుందెబ్బ నాయకులు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద నిర్మించతలపెట్టిన హనుమాన్ విగ్రహం ప్రతిష్ఠాపనను అడ్డుకుంటామని తుడుందెబ్బ నాయకులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన తుడుందెబ్బ నాయకుల సమావేశంలో పొడెం బాబు, చందా రఘుపతి, కోరగట్ల లక్ష్మణ్‌రావు, వంక నరేశ్, పొడెం కృష్ణప్రసాద్, కోటి రవి, నల్లబోయిన కోటయ్య మాట్లాడారు. వై జంక్షన్ వద్ద హనుమాన్ విగ్రహం భూమి పూజ ఈనెల 14వ తేదీన జరగకుండా అడ్డుకుంటామన్నారు. అక్కడ కొమురం భీమ్ విగ్రహాన్ని ఇప్పటికే ప్రతిష్ఠించుకున్నామని, వై జంక్షన్ పేరును కొమురం భీమ్ జంక్షన్‌గా మార్చుకున్నామని తెలిపారు. అక్కడ



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

హనుమాన్ విగ్రహం ఏర్పాటు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో చందా సత్యారావు, పాయం లక్ష్మణ్, కాక భాస్కర్, చెరుకుల ధర్మయ్య, పెనుక సమ్మయ్య, అర్రెం సత్యవతి, మల్లెల లక్ష్మి, పెనక చంద్రకళ పాల్గొన్నారు.

మహిళపై అడవి పంది దాడి

కొత్తగూడ: అడవి పంది దాడిలో మహిళకు గాయాలు అయిన సంఘటన మండలంలోని బత్తులపల్లిలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు జిల్లా ఏటూరునాగారానికి చెందిన గాదర్ల సమ్మక్క బత్తులపల్లిలోని బంధువుల మక్కజొన్న చేను విరిచేందుకు వచ్చింది. కంకులు విరుస్తుండగా చేనులో మకాం వేసుకుని ఉన్న అడవి పంది ఒక్కసారిగా దాడి చేసింది. ఈ ఘటనలో సమ్మక్కకు కాలు విరిగింది. చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించారు.

కొనసాగుతున్న ఇంటింటి సర్వే



మొగుళ్లపల్లి:సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లు



మల్హర్: తాడిచర్లలో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ సూపరింటెండెంట్ మూర్తి

మొగుళ్లపల్లి: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వే రెండో రోజు ఆదివారం మండల వ్యాప్తంగా 26 గ్రామాల్లో కొనసాగింది. తహసీల్దార్ సునీత, ఎంపీడీఓ హుస్సేన్ సర్వేను పరిశీలించారు. మండల వ్యాప్తంగా ఆదివారం 651 కుటుంబాలను సర్వే చేసినట్లు అధికారులు తెలిపారు.

మల్హర్: సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో ప్రతి కుటుంబం వివరాలను సేకరించడానికి ఎన్యుమరేటర్ల, సూపర్‌వైజర్లు రెండో రోజు ఆదివారం 616 ఇళ్లకు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా 9,753 గృహాలకు 63 మంది ఎన్యుమరేటర్లు 79 ఎన్యుమరేషన్ బ్లాకుల్లో 616 ఇళ్లలోని సమగ్ర కుటుంబాల జాబితా వివరాలను నమోదు చేసుకున్నారు. సర్వేను తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ శ్యామ్‌సుందర్, పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

సర్వేను పరిశీలించిన అధికారులు

కాటారం: మండలంలో కొనసాగుతున్న సామాజిక సమగ్ర సర్వేను మండల అధికారులు పరిశీలించారు. మద్దులపల్లిలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ బాబు సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వేలో పేర్కొన్న ప్రతి వివరాలు సేకరించి నమోదు చేసుకోవాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో నయాబ్ తహసీల్దార్ రామ్మోహన్, ఎంపీఓ వీరస్వామి పాల్గొన్నారు.

చెత్తాచెదారం.. పిచ్చి మొక్కలు

- అపరిశుభ్రంగా మారిన మండల పరిషత్ కార్యాలయం
- ఎక్కడ చూసినా పేపర్ ప్లేట్స్ దర్శనం
- పట్టించుకోని అధికారులు

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణం పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంతో పేరుకుపోయింది. నిత్యం కార్యాయలయానికి వచ్చి వెళ్లే మండల అధికారులు ఆవరణలో పేరకుపోయిన చెత్త, ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కల తొలగింపుపై దృష్టి సారించకపోవడం గమనార్హం. కార్యాలయం ప్రవేశంలోనే చెత్తతోపాటు



కార్యాలయం ఎదుట పరిస్థితి..

కార్యాలయ సిబ్బంది తిని పడేసిన ఇస్తరాకులు, పేపర్ ప్లేట్స్ వేయడంతో కార్యాలయం ఆవరణ అపరిశుభ్రంగా దర్శనమిస్తుంది. ఇప్పటికైనా అధి



కార్యాలయం ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలు

కారులు కార్యాలయం ఆవరణంలో చెత్తను తెలగించేలా చర్యలు చేపట్టాలని వివిధ అవసరాల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలు కోరుతున్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత



సెల్‌ఫోన్ అందజేస్తున్న ఎస్సై

చిట్యాల: మండలంలోని జూకల్ గ్రామానికి చెందిన ఎలమాద్రి హరికృష్ణ నెల క్రితం తన గ్రామం నుంచి ద్విచక్రవాహనంపై చల్లగరిగకు వెళ్తుండగా.. మార్గమధ్యలో సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. దీంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు చేశారు. ఈ మేరకు స్థానిక పోలీసులు కోమల, లాల్‌సింగ్ సీఈఆర్ఐ పోర్టల్ ద్వారా సెల్‌ఫోన్‌ను గుర్తించారు. ఎస్సై శ్రావన్‌కుమార్ ఆధ్వర్యంలో బాధితుడు హరికృష్ణకు ఎస్సై శ్రావన్‌కుమార్ ఆదివారం ఫోన్ అందజేశారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

వరంగల్ చౌరస్తా: ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఎస్‌జీపీఏటీ కాశిబుగ్గ ఏరియా అధ్యక్షుడు తుమ్మ వీరయ్య డిమాండ్ చేశారు. వరంగల్ 26వ డివిజన్‌లోని ఓ ప్రభుత్వ పాఠశాలలో పెన్షనర్ల సమావేశాన్ని రాజయ్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ ఐదు డీఆర్‌లో ఒకటి మాత్రమే అమలు చేసి, పెన్షనర్ల నడ్డి విరిచారని ఆరోపించారు. పీఆర్‌సీ 25శాతం అమలు చేయాలని కోరారు. సమావేశంలో సంఘం నాయకులు భిక్షపతి, శ్యామల్, రఘుపతి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించాలి

నెహ్రూసెంటర్: నిధులు లేక అభివృద్ధి కుంటుపడుతున్న మానుకోట మున్సిపాలిటీ వార్డుల అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి అన్నారు. నిలిచిపోయిన వార్డుల అభివృద్ధిపై సీపీఐ ఆధ్వర్యంలో రెండో రోజు ఆదివారం పలు వార్డుల్లో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాటి ప్రభుత్వ హయంలో మానుకోట అభివృద్ధికి నిధులు రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని జిల్లాకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు. కార్యక్రమంలో పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, వెలుగు శ్రావణ్, మేక వీరన్న, రమేష్, చిదిరాల జ్ఞానేశ్వర్, మంద శంకర్, తదితరులు పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్ చేయూత

టేకుమట్ల: మండలంలోని ద్వారకపేట గ్రామానికి చెందిన నిరుపేద వృద్ధులకు మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న తుల రమేశ్ ఆదివారం దుప్పట్లు, స్వెట్టర్లను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రోజురోజుకూ చలి పెరుగుతున్న తరుణంలో వృద్ధులు చలి తీవ్రతతో ఇబ్బంది పడతారని, వారికి అండగా నిలిచేందుకు తల్లిదండ్రులైన తుల నర్సింహారావు–అండాలమ్మ జ్ఞాపకార్థం దుప్పట్లతోపాటు, స్వెట్టర్లను అందించినట్లు తెలిపారు. ప్రతీ సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



దుప్పట్లు అందజేస్తున్న కానిస్టేబుల్ రమేశ్

కులగణన సర్వేలో బీసీలు భాగస్వాములు కావాలి

ములుగు: తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కులగణన సర్వేలో బీసీలు భాగస్వాములుగు కావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బట్ట మురళీకృష్ణ పిలుపునిచ్చారు. జిల్లాకేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో అయన మాట్లాడారు. సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య గత కొన్ని సంవత్సరాలుగా చేసిన పోరాట ఫలితంగానే నేడు కులగణన జరుగుతుందని అన్నారు. వరంగల్ మహాసభలో రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం సర్వే చేయడం హర్షనీయం అని అన్నారు. కొంతమంది సర్వేలో వివరాలు చెబితే పింఛన్లు, రేషన్ కార్డులు తీసివేస్తారని చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎవరూ నమ్మకూడదని



మాట్లాడుతున్న బట్ట మురళీకృష్ణ

సూచించారు. ఎన్యుమరేటర్లకు సమాచారాన్ని అందించి సహకరించాలని తెలిపారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు మంచర్ల నాగేశ్వర్‌రావు, యూత్ జిల్లా అధ్యక్షుడు తోటకూరి శ్రీకాంత్, నియోజకవర్గ ఇన్‌చార్జి బక్కి నవీన్, మల్లంపల్లి యూత్ అధ్యక్షుడు వేణు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న నాటి విద్యార్థులు, ఉపాధ్యాయులు

చిట్యాల: మండలంలోని చల్లగరిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000–01 బ్యాచ్‌కి చెందిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. స్నేహితులందరు ఆనాటి తీపి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులకు షీల్డులు అందించి, శాలువాలతో సన్మానించారు. ఉపాధ్యాయులు రాంబ్రహ్మాచారి, కృష్ణమూర్తి, సాంబయ్య, అక్బర్‌పాషా, రఫీ, లక్ష్మీ, నర్సయ్య, విద్యార్థులు ప్రభాకర్, రాజు, తిరుపతి, వెంకటరాజం, మమత, ధనలక్ష్మి పాల్గొన్నారు.

భక్తిభావం పెంపొందించుకోవాలి

మరిపెడ/మరిపెడ రూరల్: ప్రతీ ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు వంటికొమ్ము యుగేందర్‌రెడ్డి అన్నారు. అదివారం మరిపెడ మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి సహిత హరిపుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్ప మాలధారులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో యుగేందర్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. నేటి నుంచి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, గౌరవ



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న యుగేందర్‌రెడ్డి

అధ్యక్షులు గోలి శ్రీనివాస్, సభ్యులు దుబ్బాక లక్ష్మారెడ్డి, అల్వాల ఉపేందర్, పల్లం వీరస్వామి, డి.వెంకన్న, చెన్నూరు మహేష్, రమేశ్ పాల్గొన్నారు.

న్యాయం చేయాలని భార్య ఆందోళన

గార్ల: తన భర్త వద్దకు కాపురానికి పంపించి న్యాయం చేయాలని కోరుతూ ఓ యువతి ఆదివారం గార్ల నెహ్రూసెంటర్‌లో రోడ్డుపై బైటాయించి మౌనపోరాటం చేపట్టింది. వివరాలు ఇలా ఉన్నాయి, గార్ల మండలం పెద్దకిష్టాపురం గ్రామానికి చెందిన బి.సంగీత అదే గ్రామానికి చెందిన ఎస్.శ్రీకాంత్‌లు రెండేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. ఏడాది వీరి కాపురం సజావుగానే సాగింది. కొద్ది రోజుల నుంచి శ్రీకాంత్ తన తల్లితండ్రుల మాటలు విని భార్యతో గొడవ పడి పుట్టింటికి పంపించాడు. తన భర్త వద్దకు కాపురానికి పంపించాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని సంగీత తెలిపింది. న్యాయం చేయాలని కోరుతూ గార్లలో రోడ్డుపై బైటాయించింది. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సంఘటనా స్థలానికి ఎస్సై జీనత్‌కుమార్ చేరుకొని న్యాయం చేస్తామని చెప్పడంతో యువతి ఆందోళన విరమించింది. ఇట్టి విషయమై ఎస్సై వివరణ కోరగా సంగీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త, అత్తమామలతోపాటు భర్త అన్నయ్యలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.



రోడ్డుపై ఆందోళన చేస్తున్న సంగీత

రేపు శ్రీలక్ష్మీనృసింహస్వామి కల్యాణం



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రామాచార్య, కృష్ణారావు, తదితరులు

నర్సంపేట : కార్తీక మాసం సందర్భంగా ఈనెల 12న సాయంత్రం 6 గంటలకు పట్టణంలోని డఫోడిల్స్ స్కూల్‌లో శ్రీలక్ష్మీనృసింహస్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు కొమ్మాల ఆలయ ప్రధాన అర్చకుడు రామాచార్య తెలిపారు. పట్టణంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో కల్యాణ మహోత్సవ కరపత్రాలను ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం రామాచార్య మాట్లాడారు. 12న సాయంత్రం 5గంటలకు వికాస తరంగిణి ఆధ్వర్యంలో శ్రీనారసింహ శతనామావళి, శ్రీలక్ష్మి అష్టోత్తర పూజలు, శ్రీవిష్ణు సహస్ర నామ పారాయణం ఉంటాయని తెలిపారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు కల్యాణం ఉంటుందని వివరించారు. కల్యాణాన్ని విజయవంతం చేయాలని రామారావు. వికాస తరంగిణి బాధ్యులు కృష్ణారావు, రంగనాథస్వామి కోరారు. కార్యక్రమంలో అర్చకులు వెంకటాచార్యులు, శ్రీధరాచార్య తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీల అభివృద్ధిని విస్మరిస్తున్న ప్రభుత్వాలు

కేయూ క్యాంపస్: యూనివర్సిటీల అభివృద్ధిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పేద విద్యార్థులకు దూరం చేస్తున్నాయని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింహారావు విమర్శించారు. కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ ఎదుట పీడీఎస్‌యూ విద్యార్థి అమరవీరుల స్మారక వారోత్సవాలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విప్లవ వీరుల అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.



అమరులకు జోహార్లు అర్పిస్తున్న నాయకులు

పౌరులకు ఓటుహక్కు వజ్రాయుధం

శాయంపేట : పౌరులకు ఓటుహక్కు వజ్రాయుధమని సీనియర్ అసిస్టెంట్ అచ్చారావు అన్నారు. 2025 జనవరి 1 వరకు 18 ఏళ్ల నిండిన యువతి యువకులను ఓటరుగా నమోదు చేయాలనే రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు కొత్త ఓటరు నమోదు, ఓటరు సవరణ స్పెషల్ క్యాంప్ ఆదివారం రెండోరోజు కొనసాగించారు. 18 ఏళ్ల నిండిన యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే ఓటరు జాబితాలో తప్పులను సవరించేందుకు ఫారం-8ను నింపి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. జూనియర్ అసిస్టెంట్ శైలజ, బీఎల్‌ఓలు సదయ్య, రత్నమాల పాల్గొన్నారు.

